మొక్కలు నాటి సంరక్షించాలి

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

వెంగళరావునగర్,ఆగస్టు 9 : మంచి ఆరోగ్యానికి మొక్కలు పెంచాల్సిన ఆవశ్యకత ఉందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బంజారా హిల్స్ డివిజన్ ఎమ్మెల్యే కాలనీ, మిథిలా నగర్‌లలో కాలనీ వాసులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

● పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి

మణికొండ: పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని మణికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్ అన్నారు. మున్సిపాలిటీలోని 14వ వార్డులో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంతో పాటు డ్రై డే- డ్రై డే నిర్వహించారు. కాలనీలలో తిరుగుతూ ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. అలాగే మొక్కలను పంపణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రదీప్‌కుమార్, కౌన్సిలర్ యాలాల లావణ్యనరేష్, కౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు తాజ్, మేనేజర్ శ్రీధర్, ఏఈ సంజయ్, మాజీ సర్పంచ్ యాలాల నరేష్, ముత్యాలు, శివాజీనగర్ కాలనీ చైర్మన్ దేవేందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

● పచ్చదనం.. పరిశుభ్రత పెంచేలా కృషి చేయాలి

వెంగళరావునగర్ : పచ్చదనం.. పరిశుభ్రత పెంచేలా బాధ్యత తీసుకోవాలని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రహ్మత్‌నగర్ డివిజన్ హెచ్ఎఫ్ నగర్‌లో ఏర్పాటుకానున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో వ్యర్థ మైన మొక్కలు తొలగించే పారిశుధ్య పనులు చేపట్టారు.

● మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడాలి

వెంగళరావునగర్: మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడాలని కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ అన్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ పటేల్ నగర్, నవ నిర్మాణ్ నగర్‌లలో కాలనీ వాసులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఎంసీ సంజయ్ సింగ్, ఎస్ఎఫ్ఏ సూపర్‌వైజర్ మహేందర్, కృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

కేబీఆర్ పార్క్‌లో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

వెంగళరావునగర్: కాలనీ వాసులతో కలిసి మొక్కలు నాటుతున్న మేయర్ గద్వాల విజయలక్ష్మి

మైలార్‌దేవ్‌పల్లి: జీఎన్‌జీవోస్ కాలనీ పార్కులో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ఉప కమిషనర్ రవికుమార్

వెంగళరావునగర్: మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్, పాల్గొన్న పారిశుధ్య కార్మికులు

● భావి తరాలకు భరోసా ఇవ్వాలి

వెంగళరావు: మొక్కలు పెంచి భావి తరాలకు భరోసా ఇవ్వాలని కార్పొరేటర్ మన్నె కవితా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కేబీఆర్ పార్క్‌లో మొక్కలు నాటా రు. ఈ కార్యక్ర మంలో ఉద్యానవన శాఖ, అటవీ శాఖ, జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

● మొక్కలు నాటి సంరక్షించాలి

మైలార్‌దేవ్‌పల్లి : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిరంతరం కొనసాగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ టీఎన్‌జీవోస్ కాలనీలోని పార్కులో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉపకమీషనర్ రవికుమార్‌తో పాటు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరుపోశారు.

● మొక్కలు నాటడం ఎంతో ముఖ్యం

మణికొండ: ఆరోగ్యకరమైన జీవితం జీవించాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఎంతో ముఖ్యమని నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కోకాపేట్‌లో వన మహోత్సవంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోపాల విజయ్ బాబు, కౌన్సిలర్లు లంకల పద్మ, మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణమోహన్ రెడ్డి, డీఈ నర్సింహ్మారాజు, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్, ఆర్ఐ అఖిల్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోకాపేట్‌లో మొక్కలు నాటుతున్న నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ తదితరులు

మణికొండ: స్వచ్ఛదనం-పచ్చదనంలో మొక్కల పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, కమిషనర్ ప్రదీప్‌కుమార్

గిరిజనులు హక్కుల కోసం ఉద్యమించాలి

హిమాయత్‌నగర్,ఆగస్టు 9: గిరిజనుల హక్కులు,జీవనోపాధిని దెబ్బతీసే చర్యలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకంటే సహించేదిలేదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు.తెలంగాణ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవం శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో జరిగాయి.సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.అంజయ్యనాయక్ అధ్యక్షతన జరిగిన సభకు చాడ వెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆదివాసీ గిరిజన వ్యతిరేక విధానాలను అమలు చేయడం వల్ల గిరిజనులు అభివృద్ధికి నోచుకోలేని దుస్థితి కొనసాగుతుందన్నారు. గిరిజనులు నివాసం ఉండే ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య నాయకులు శివనాయక్, నారాయణ,స్వరూప,లత,శంకర్ నాయ క్, దేవరాజ్,నాగేందర్,ఉపేందర్ పాల్గొన్నా రు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి

శంషాబాద్ రూరల్, ఆగస్టు 9 : ధరణి పోర్టల్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి పేద రైతులను ఆదుకోవాలని శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకను సుల్తాన్‌పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌లో కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారం చేయాలని కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న చిన్న సన్నకారు రైతుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన్నట్లు తెలిపారు.

నిమ్స్‌ను సందర్శించిన తమిళనాడు హెల్త్ సెక్రటరీ

తమిళనాడు హెల్త్ సెక్రటరీ సుప్రియ సాహు శుక్రవారం నిమ్స్‌లోని వివిధ విభాగాలను సందర్శించారు. వైద్యశాలలో అందుతున్న సేవలను డైరెక్టర్ బీరప్పను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. వీరి వెంట ఆర్ వీ కర్ణన్(డైరెక్టర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్), ప్రొఫెసర్లు రాంమూర్తి, స్వర్ణలత, డాక్టర్ గంగాధర్ ఉన్నారు. - ఖైరతాబాద్

ఆరోగ్య గమ్యస్థానంలో తెలంగాణ

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ఖైరతాబాద్, ఆగస్టు 9 : భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రం ప్రధాన ఆరోగ్య గమ్యస్థానంగా అభివృద్ధి చెందుతున్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోమాజిగూడలో ఏర్పాటు చేసిన ఏషియాన్ ఈఎన్‌టీ కేర్ సెంటర్‌ను ఆ క్లినిక్ వ్యవస్థాపకులు సీహెచ్ ఆంజనేయులు, వివేకానంద హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ గీతతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్ వైద్యరంగానికి ప్రధాన కేంద్రంగా నిలుస్తుందని, ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలతో చికిత్స అందుతున్నాయన్నారు.

జ్యోతి వెలిగించి ఆస్పత్రిని ప్రారంభిస్తున్న భట్టి విక్రమార్క

ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన ఆటో

ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో నుజ్జు నుజ్జు అయిన ఆటో

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 9 : ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి వచ్చిన ఓ ఆటో ఢీకొన డంతో ప్రయాణికులకు తీవ్ర గాయాలైన ఘటన మైలార్ దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకా రం దుర్గానగర్ నుంచి చాంద్రాయణగుట్ట వైపు ఆర్టీసీ 300 నెంబర్ బస్సు ఏపీ11జెడ్7368 బస్సు వెళ్తున్నది. డ్రైవర్ లింగస్వామి, వెంకన్నలు టీఎస్ 30 ఏటి 1354 ఆటోలో శంషాబాద్ మార్కెట్ నుంచి కూరగాయలు తీసుకెళ్తున్నారు. పల్లెచెరు వు ప్రాంతంలో ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును చూడకుండా వేగంగా వచ్చి ఆటో ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసు కుందన్నారు. ఈ సంఘ నటనలో ఆటో నుజ్జు నుజ్జు కాగా ఆటోలో ప్ర యాణిస్తున్న ఇద్దరికి గాయాలయ్యాయని చికిత్స నిమిత్తం ప్రైవే టు ఆసుపత్రికి తరలిం చినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు నిందితుల అరెస్టు

ఎర్రగడ్డ, ఆగస్టు 9: దారి దోపిడీలకు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు యువకులను బోరబండ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. డీఐ భూపాల్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండ వీక ర్‌సెక్షన్ నందనగర్‌కు చెందిన ఎస్. తమ్మప్ప క్యాబ్ డ్రైవర్. ఎస్ఆర్ హిల్స్ కమ లానగర్‌కు చెందిన ఎన్.సాయికుమార్ కార్పెంటర్. స్నేహితులైన వీళ్లిద్దరూ ఈ నెల 5న ఆరోగ్యనగర్ వద్ద ఓ బైకును అటకాయించి రితేష్‌కుమార్ అనే వ్యక్తి నుంచి మొబైల్ ఫోన్‌ను లాక్కున్నారు. అదే రోజు ఈ విషయమై బాధితుడు బోరబండ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. శుక్రవారం అనుమానాస్పదంగా తిరుగుతున్న తమ్మప్ప, సాయికుమార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని వారి నుంచి వీ27 మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు డీఐ పేర్కొన్నారు.

అఖిల భారత విశ్వవిద్యాలయాల సదస్సుకు అంబేద్కర్ వర్సిటీ ప్రతినిధులు

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన అఖిల భారత విశ్వవిద్యాలయాల సమాఖ్య జాతీయ సదస్సులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ హైదరాబాద్‌కు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఉన్నత విద్యారంగం, ప్రస్తుత పరిస్థితులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి కేటాయిస్తున్న నిధులు, నియామకాలు, యూజీసీని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలు, విశ్వవిద్యాలయాల పరిరక్షణలో ఉద్యోగుల పాత్రపై జాతీయ సదస్సులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ హైదరాబాద్ నుంచి సమాఖ్య కోశాధికారి మహేశ్వర్ గౌడ్ ప్రాతినిధ్యం వహించారు.- ఖైరతాబాద్

మరమ్మతులు: వాహనాల రాకపోకలతో ఎప్పుడు రద్దీగా ఉండే రహదారులపై గోతులు పడడంతో వాహనాదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దానిలో భాగంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ శివాజీ చౌక్ ఎదురుగా ఉన్న రోడ్డులో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షానికి భారీగా గుంతలు ఏర్పడ్డాయి. దీంతో శుక్రవారం గోతులలో సిమెంట్ మిశ్రమంతో ట్రాఫిక్ పోలీసులు మరమ్మతులు చేయించారు.- మైలార్‌దేవ్‌పల్లి

నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్‌గా కృష్ణమోహన్‌రెడ్డి

బాధ్యతలు చేపడుతున్న కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి

మణికొండ, ఆగస్టు 9 : నార్సింగి మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా టి.కృష్ణమోహన్‌రెడ్డి శుక్రవారం పదవీ భాధ్యతలు చేపట్టారు. మున్సిపాలిటీ కమిషనర్‌గా పనిచేసిన ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని సీడీఎంఏ కార్యాలయానికి బదిలీచేసినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. గతంలో నార్సింగి మున్సిపాలిటీ మొట్టమొదటి కమిషనర్‌గా 2019లో కృష్ణమోహన్‌రెడ్డి పనిచేసిన అనుభవం ఉండటంతో మరింత మెరుగున సేవలను ప్రజలకు అందించాలన్న ఉద్దేశ్యంతోనే ఆయనను ఇక్కడకు బదిలీ చేశారనే తెలుస్తుంది.

నిందితుడికి రిమాండ్

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 9 : గంజాయి సేవించవద్దు అన్నందుకు స్నేహితుడిపై కక్ష పెంచుకొని బ్లేడ్‌తో దాడి చేసిన నిందితుడిని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 6న అర్ధరాత్రి సమయంలో మహబూబ్ హోటల్ ప్రాంతంలో ముబిన్ మిర్జా అతడి స్నేహితులు అబ్దుల్ సమీర్, మహమ్మద్ యూనూస్‌లతో కలిసి మాట్లాడుతుండగా బాలాపూర్‌కు చెందిన సయ్యద్ సోహెల్(25) ముబిన్ మిర్జాపై బ్లేడ్‌తో ముఖంపై దాడి చేశాడు. గాయపడిన వ్యక్తిని స్నేహితులు ఆసుపత్రికి తరలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని నిందితుడిని శుక్రవారం అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్ తెలిపారు.

సమాజ రక్షణకు కరాటే దోహదం

హిమాయత్‌నగర్, ఆగస్టు 9 : ఆత్మరక్షణతో పాటు సమాజ రక్షణకు కరాటే దోహదపడుతుందని జపాన్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర పబ్లిక్ రిలేషన్ అధికారి దామోర్ నాయక్ అన్నారు. సామురాయ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ ఆవరణలో బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో ఉత్తీర్ణులైన 15 మంది విద్యార్థులకు కారాటే బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

నారాయణగూడ పై ఓవర్ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న కార్మిక సంఘాల నేతలు

హిమాయత్‌నగర్,ఆగస్టు 9: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను సవరించి కార్మిక వర్గానికి మేలు జరిగేలా అధిక నిధులు కేటాయించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ.యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్,రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి యం.నరసింహ,సీఐటీయూ రాష్ట్ర నేత వెంకటేశం,ఐఎన్‌టీయూసీ ఆర్.డి చంద్రశేఖర్,టీఎన్‌టీయూసీ నేత ఎం.కె.బోస్ డిమాండ్ చేశారు.క్విట్ ఇండియా సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం నారాయణగూడ పై ఓవర్ కింద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం స్వదేశీ జపం చేస్తూ విదేశీ సంస్థలకు మేలు చేసేందుకే కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆరోపించారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులను కేంద్రం అన్యాయం చేసిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బి.వెంకటేశం, కమతం యాదగిరి, బి.కిషన్,భిక్షపతి,సాగర్,పశ్యపద్మ,కుమారస్వామి,పి.శ్యాంకుమార్,లక్ష్మణ్,అమ్జద్ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలి

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 9: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని సరైన గుణపాఠం చెప్పేందుకు ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, సహాయ కార్యదర్శి ఎస్.రామోహ్మన్‌రావులు పేర్కొన్నారు. జాయింట్ ప్లాట్ ఫామ్ ట్రేడ్ యూనియన్లు అండ్ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో కాటేదాన్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ ప్లకార్డ్స్ ప్రదర్శన, రస్తారోకో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, సహాయ కార్యదర్శి ఎస్.రామోహ్మన్‌రావులు పాల్గొని ప్రసంగించారు. లేబర్ కోడ్‌లను నోటిఫై చేయడం, నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ ద్వారా పెద్ద కార్పొరేట్లకు ఆర్థిక వెసులుబాట్లు కల్పించే చర్యలు వేగవంతం చేసిందన్నారు. మన ఓట్లతో తెలంగాణ నుంచి పార్లమెంటుకు వెళ్లిన కిషన్‌రెడ్డి బొగు బ్లాక్‌ల మంత్రిగా ఉండి తెలంగాణలోని మంచిర్యాల జిల్లాలోనిశ్రావణ్‌పల్లి బొగ్గు బ్లాక్‌ను వేలంపాట పాడటం ఎంత వరకు సమంజసమని విమర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.కుర్మయ్య, నాయకులు ఎన్.జంగయ్య, ప్రవీణ్, సచిన్, దత్తు పాల్గొన్నారు.

పొట్టికాహారంతోనే ఆరోగ్యం

ఐసీడీఎస్ శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ అధికారిణి జి కవిత

బండ్లగూడ, ఆగస్టు 9: పొట్టికాహారంతోనే ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసీడీఎస్ శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ అధికారిణి జి కవిత పేర్కొన్నారు. శుక్రవారం శివరాంపల్లిలో తల్లిపాల దినోత్సవ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కవిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే పొట్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా బాలింతలు, గర్భిణులు, చిన్నారులు పౌష్టిక ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు పడమటి శ్రీధర్‌రెడ్డి, ఎం ప్రభాకర్ రెడ్డిలు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్‌లు డి శ్రీనివాస్, ఎం రూప, ఎస్ పద్మజ, వందన, స్రవంతి, ఎం జ్యోతి, వసంత, భాగ్యలక్ష్మి, గౌరి, చెన్నమ్మ, అంబిక, స్వాతి, సరిత, సంగీత, సుశీల పాల్గొన్నారు.

కూరగాయల సాగుతో అధిక లాభాలు

- అసోసియేట్ డీన్ ప్రశాంత్

వ్యవసాయ యూనివర్సిటీ, ఆగస్టు 9 : ప్రస్తుత పరిస్థితులలో కూరగాయల సాగు ఎంతో లాభదాయకమని , ప్రధానంగా ఎస్సీలకు తక్కువ కమతాలు ఉంటాయని , వర్షాధారంతో పాటు , కొద్దిపాటి నీటి వనరులు ఉంటే చాలని కొండాలక్ష్మణ్ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ అసోసియేట్ డీన్ ప్రశాంత్ అన్నారు . శుక్రవారం కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఒక్కరోజు రైతు శిక్షణకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీలు , గిరిజనులకు తక్కువ కమతాలు ఉంటాయని,వారికి అవగాహన లోపం వల్ల బీళ్లుగా, లేదా విత్తనం వేసిన తర్వాత పోషణ చేయకపోవడం , వారికి పెట్టు బడులు పెట్టే ఆర్థిక స్థోమత లేకపోవడం గతంలో ఉండేదని గుర్తు చేశారు. ఇప్పుడు చిన్న కమతాలలో వివిధ కూరగాయలు వేసి తగు జాగ్రత్తలు తీసుకుంటే అధిక లాభాలు పొందవచ్చన్నారు.ఆయా పంటలపై అవగాహన కల్పించడమే కాకుండా ఉచిత కూరగాయల విత్తనాలు, సేంద్రియ ఎరువుల కిట్టు, మల్చిండ్ షీట్ అంద జేయనున్నట్లు తెలిపారు.

ముదిరాజ్ కులస్తుల అభివృద్ధికి కృషి

హిమాయత్‌నగర్,ఆగస్టు9: రాష్ట్రంలోని ముదిరాజ్ కులస్తుల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తన వంతు కృషి చేస్తానని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదర్‌గూడలోని మన ముదిరాజ్ మహాసభ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ముదిరాజ్ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై చర్చించారు. మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్‌తో కలిసి ఆయన మాట్లాడారు.అత్యంత పేదరికంలో మగ్గుతూ జీవనం సాగిస్తున్న ముదిరాజ్‌ల జీవన ప్రమాణాలను పెంచేందుకు కార్పొ రేష న్ నుంచి నిధులను మంజూరు చేసేందుకు చొరవ తీసుకుంటానన్నారు. ఈ సమావేశంలో మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈటల భద్రన్న,జోరుక జగన్,నాయకులు పిట్టల నాగేష్,అనిల్‌కుమార్, సురేష్,జనార్దన్,రాజేశ్వర్, సాయి రాం,శ్రీకాంత్ గోపి,ప్రణీత్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 9 : కాటేదాన్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. గంగోత్రి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1:30 నుంచి 3 గంటల వరకు గాయత్రీ ఫీడర్ లెన్, గణేష్ నగర్, అమ్మ గార్డెన్, పయోనీర్ స్కూల్, బాబా టెంట్‌హౌస్, కాటేదాన్ ఫీడర్-3 పరిధిలోని ఇండస్ట్రీయల్ ఏరియా తదితర ప్రాంతాల్లో ఈ కోత ఉంటుందన్నారు. మరమ్మతుల కారణంగా కోత విధిస్తున్నామని విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

నర్మాడ సబ్‌స్టేషన్ పరిధిలో..

శంషాబాద్ రూరల్: మండలంలోని నర్మాడ సబ్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్‌శాఖ ఏఈ షాక్‌బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ తీగలు,స్తంభాలు ఇతర మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని చెప్పారు. మండలంలోని నర్మాడ సబ్‌స్టేషన్ పరిధిలోని నర్మాడ,సుల్తాన్‌పల్లి, కేబిదొడ్డి,అమ్మపల్లి, కాచారం, వర్ధమాన్ కళాశాల, చౌదర్‌గూడ, కవ్వగూడ, రాళ్లగూడ, మజీద్‌గడ్డ, మల్కారం, బోటిగూడ,రామంజాపూర్ గ్రామాలలో విద్యుత్ సరఫరాను ఉదయం 11 నుంచి 12 గంటల వరకు పూర్తిగా నిలిపివేస్తామని చెప్పారు. ప్రజలు సహకరించాలన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: CHEVELLA RANGA REDDY DISTRICT. AT: CHEVELLA
O.S. NO. 63 OF 2021

BETWEEN:
MALKAPURAM SUVARAN and 2 others .....Plaintiffs
And
DUSARI SRIDHAR GOUD and 23 others ..... Defendants

To.
01. DUSARI SRIDHAR GOUD S/o Narsing Rao Goud aged about 49 years, Occupation: Business, R/o H.No. 9-145, Langar House, Hyderabad. **02.